RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 279 పేజీలు - 08 గురువారం 03 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

- పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు
- రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా..?
- ఢిల్లీలో కాంగ్సెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ
- మీడియా ముందు సంచల వ్యాఖ్యలు




## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

### - కేంద్ర రోణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు మిగతా2లో...



## తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

### - కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని మిగతా2లో...

## నేపాల్‌లో వరద బీభత్సం..

**1,127 చేరిన మృతుల సంఖ్య**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** హిమాలయ దేశం నేపాల్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కు చేరినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. వారం రోజులైనా వేలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు గాలింపు, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. చిత్వాన్‌లో మిగతా2లో...



## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

### - ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం




## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్



**తొలి అక్షరం/అమరావతి,02:** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమా నులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించు కున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడి యా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకు న్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. మిగతా2లో...



## రాష్ట్రపతితో నితిన నబిన భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధి ంచిన ఫొటో లను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నేను రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మిగతా2లో...


## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

● ఎటు చూసినా విధ్వంసం, వికృతం ● జలద్రోహం చేస్తున్న జలగల పాలన ● అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో ● భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు ● వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు ● రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే ● కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్ ● సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్




## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

● కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..! ● సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట మిగతా2లో...

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

● రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు ● అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెలుతున్నాం ● వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 02:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా2లో...

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ౸÷ళిశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సిం గ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో–2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్టామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెం డర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్–ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్‌ఏ నోరు తెరువదు. జీఆర్‌ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 02:** నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది.

ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు.

సాధ్యమై నంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు.

ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు.

కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు.

అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్‌గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండా ను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపి వేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శిం చిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్–1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# నేపాల్‌లో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

348, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా వందలాది మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సాయం అందిస్తున్నారు

# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**తొలి అక్షరం/అయోధ్య, సెప్టెంబర్ 02:** అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి.వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

- బిఆర్ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014–18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

# కంఠపాలెం ఐకమత్యంతో ముందుకు సాగాలి

● వైభవంగా బేడ (బుడగ) జంగాల వన భోజనాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** బుధవారం కంఠపాలెం బేడ (బుడగ) జంగాల సంఘం ఆధ్వర్యంలో వన భోజన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 కుటుంబాలు హాజరై, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కుల పెద్దలు మాట్లాడుతూ.. కులంలో ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించుకోవడానికే ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కుల పెద్దమనిషి సిరిపాటి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు 'తొలి అక్షరం' సీనియర్ జర్నలిస్ట్ పస్తం సాంబ ఈ వన భోజనాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ.. కంఠపాలెం గ్రామంలోని బేడ జంగాలు చూపించే ఐకమత్యం అందరికీ ఆదర్శనీయమని ప్రశంసించారు. కుల పెద్దల నాయకత్వంలో అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సిరిపాటి లక్ష్మణ్, సిరిపాటి జగన్నాథం, వినుకొండ వెంకన్న, తూర్పాటి నాగరాజు, తూర్పాటి బైరాగితో పాటు పలువురు కుల పెద్దలు, కులం బాలకాలు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన.. హామీల అమలులో ఘోర వైఫల్యం

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి: డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి. మందోళ్ల గూడెం గ్రామ ఉపసర్పంచ్. ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 2:** బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకం కూడా సరిగ్గా చేయక మునుగోడు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందోళ్లగూడెం ఉపసర్పంచ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, యూరియా, పెన్షన్లు తదితర సమస్యలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పాలనకు పొంతనే లేదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం దిగివచ్చే వరకు ప్రజల పక్షాన ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మానే రవికుమార్, మాజీ సర్పంచ్ బక్క శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన శంకరయ్య, పాపగల రామచంద్రం, కళ్లెం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి అండగా పబ్బు రాజు గౌడ్

**అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడికి రూ.20 వేల ఆర్థిక సాయం**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 2:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తన లక్ష్యమని, మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కందగట్ల వెంకటాద్రి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పబ్బు రాజు గౌడ్కు తెలియజేయడంతో, వెంటనే స్పందించిన ఆయన వెంకటాద్రిని పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటాద్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో పోచమ్మ మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి వేడుకలు అంగరంగ వైభవంగా సర్పంచ్ బక్కి కవిత -అశోక్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ హాజరై అమ్మవారి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ సభ్యుడు మామిళ్ళ మల్లారెడ్డి, మండల నాయకుడు బక్కి నరేష్, తంశెట్టి సాంబయ్య, ఉప సర్పంచ్ సంపత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, వార్డు సభ్యులు బక్కి రాజశేఖర్, కొమ్ముల చిన్నారి, భువనగిరి సుస్మిత శివ, కొత్తూరు అనూష నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిళ్ల మల్లారెడ్డి, చాగంటి రాము, ఎర్ర విజేందర్, చిర్రబోయిన సారయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్-2026 నోటీసుల హియరింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

**- సీఈవో సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి**










**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబరు2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) నోటీసుల హియరింగ్, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బండ్లగూడ, హైదర్‌షాకోట్, శివరాంపల్లి ప్రాంతాల్లో సాగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ..జిల్లాలో నో మ్యాపింగ్, అనామలీస్ కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధ్రువీకరణను క్షుణ్ణంగా చేపట్టాలన్నారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్ల ఆధారాలను సరిచూసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలతో కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలనను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శేరిలింగంపల్లి జోన్‌లో జరుగుతున్న హియరింగ్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారంపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. రాజేంద్రనగర్, శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్లు శ్రీనివాస్, నారాయణ అమిత్, సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్, హైవేలపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**- మొబైల్ పెట్రోలింగ్, అంబులెన్స్‌లను పరిశీలించిన ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి, (ఐపిఎస్)**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్2:** బాహ్య వలయ రహదారి (ఓఆర్ఆర్), జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందన, బాధితులకు సకాలంలో వైద్య సదుపాయం అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ-1 కె.రాహుల్ రెడ్డి, ఐపిఎస్ తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన 3 మొబైల్ పెట్రోలింగ్ వాహనాలు, ఒక హైవే పెట్రోల్ వాహనం, అంబులెన్స్‌లు, ట్రామా కేర్ సెంటర్‌ను బుధవారం ఆయన స్వయంగా పరిశీలించారు. వాహనాల్లోని అత్యవసర పరికరాలు, సిబ్బంది సన్నద్ధతను సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాద బాధితులను కాపాడటంలో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు సిబ్బంది, పెట్రోలింగ్ వాహనాలు, అంబులెన్స్, ట్రామా కేర్ సిబ్బంది పరస్పర సమన్వయంతో స్పందించి బాధితులను త్వరగా ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను అరికట్టడంతో పాటు ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. నిరంతర నిఘా, వేగవంతమైన స్పందన, సకాలంలో వైద్య సదుపాయం అందించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి పండ్లు పంచిన దేశెట్టి వెంకటేష్





**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 2:** మండలం లోని చిట్యాల గ్రామం లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో పండ్ల పంపిణీ మొక్కలు నాటడం కేక్ కటింగ్ చేయడం శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రజినీకాంత్ మరియు పెద్ద వంగర మండల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్.మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆ దేవుడు వారి యొక్క ఆయురారోగ్యాలు మంచిగా ఉండాలని కోరుకోవడం జరిగింది. రామాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద అర్చన చేపించడం జరిగింది. గ్రామ ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పదోన్నతి పొందిన బీసీ డెవలప్‌మెంట్ అధికారిణి జి.జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2:** ఖమ్మం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జి. జ్యోతి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను కలెక్టర్‌కు అందజేశారు. పదోన్నతి పొందిన జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:** కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు బుర్ర శ్రీజ శ్రీశైలం పెదనాన్న బుర్ర చంద్రయ్య మృతి చెందగా, వారి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపల ఐలయ్య , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మొటిమర్రయ్య 1వ వార్డు సభ్యులు అంబాల అశోక్, గోపగోని సహదేవ్, బాలగోని గణేష్, బాలగోని శంకర్, బాలగోని స్వామి, గోపగోని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడికి నూతన పోల్స్ ,వైర్ లైన్, లైట్ల ఏర్పాటు

- చేసిన బంజరుపల్లి సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్.



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే బద్ది పోచమ్మ గుడికి కొత్త వైర్ లైన్ మరియు పోల్స్ అదేవిధంగా లైట్లను సమకూర్చడం జరిగింది.బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది.. ఎన్నో సంవత్సరాల నుంచి పోచమ్మ ఆలయానికి విద్యుత్ సరఫరా లేకపోవడం వలనభక్తులందరూ చాలా ఇబ్బంది పడేవారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, ఆలయానికి నూతన జవసత్వాలను సమకూర్చడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజన్నకు ఘన నివాళి... నర్సింహులపేటలో వర్ధంతి వేడుకలు





**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబరు 2:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నర్సింహులపేట లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. రాజన్న ఆశయాల సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పెదమాముల యాకయ్య, కాసా యాకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సమన్వయ కమిటీ చైర్మన్ అల్వాల శ్రీనివాస్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్‌కుమార్ యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు గుండెల్లో చిరస్థాయిగా మహానేత వైఎస్ఆర్

- శీలం శ్రీను ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
- సంక్షేమానికి చిరునామా వైఎస్ఆర్





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్02:** షాద్‌నగర్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్‌సీపీ యువనేత శీలం శ్రీను ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. షాద్‌నగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. రాజశేఖరరెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు.2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమన్నారు. వైఎస్ఆర్ మరణించి 17 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్రగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమాని రమాదేవి, పత్తి సంతోష్, కుంటోళ్ల నరేష్, జహంగీర్, ఈదులపల్లి నర్సింహా, మనసాని రాంరెడ్డి, ఇసాక్, ఆవ శివ, చెన్నయ్య గౌడ్, ప్రవీణ్, సందీప్, ప్రకాష్ చారి, వెంకటేష్, గిరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, నయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ అదృశ్యం

- ఈఎంఐ చెల్లింపు విషయమై ఆందోళనతో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు అనుమానం
- జి. మన్మధ కుమార్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చౌటుప్పల్



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 2:** చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి చెందిన గువ్వల నరసింహ (42), తండ్రి రాములు, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 1న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఆటో కిరాయికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. అయితే సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికినప్పటికీ సమాచారం లభించకపోవడంతో నరసింహ భార్య శశికళ సెప్టెంబర్ 2న చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అదృశ్యమైన నరసింహ ఎత్తు సుమారు 5 అడుగులు, తెలుగు రంగులో ఉంటాడని పోలీసులు తెలిపారు. ఈ నెల ఈఎంఐ చెల్లించలేకపోయిన విషయమై ఆందోళన చెందుతూ ఇంటి నుంచి వెళ్లిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## వైస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సూరిపల్లి పి ఎస్ ఎస్ చైర్మన్ మాదటి శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో పేదల ప్రజల ఆరోగ్య దైవం రైతుబాంధవుడు ప్రజల దేవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి డాక్టర్ వై స్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి నీ పురస్కరించుకొని నెక్కొండ మండలం సూరిపల్లి లింగగిరి ఎక్స్ రోడ్డు దగ్గర వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సూరిపల్లి సోసైటీ చైర్మన్ మాదటి శ్రీనివాస్ గౌడ్, ఈ కార్యక్రమం లో లింగగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు చీకటి రాజు,సూరిపల్లి అధ్యక్షులు కొత్తకొండ రాజు,సొసైటీ డైరెక్టర్లు కోటగిరి సాంబయ్య, చీకటి రాజు కొలిపాక వెంకన్న, పిట్టల కొమ్మాలు,పోగుల శ్రీనివాస్,రవీందర్ గ్రామ ముఖ్య నాయకులు అనుముల సుధాకర్ జి జి శ్రీను రాకేష్ రవి పోసాల సుధాకర్, సదయ్య ఏకాంతం భాస్కర్,ప్రభాకర్,వీరన్న, శీలం వెంకన్న, పిట్టల శీను తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత పత్రిక విలేకరి సింగం అరుణ్‌ని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల అక్షిత దినపత్రిక విలేకరి సింగం అరుణ్ కి ఇటీవల ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మాజీ విద్య కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు,మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్,యూత్ కాంగ్రెస్ నాయకుడు బూరుగు నరేష్,వార్డ్ సభ్యులు కందిక ఉమా మహ్మద్ అమీర్ చల్లా విష్ణు,చొప్పరి సాయి దేవానబోయిన విజేందర్ అంబేద్కర్ యూవజన సంఘ పట్టణ అధ్యక్షులు ఇదునూరి శివాజి కొంగర వేణు, అంబేద్కర్ యూవజన సంఘ పట్టణ అధ్యక్షులు ఇదునూరి శివాజి మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంబించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రం లో ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వం లో దళిత వాడలలో మంకాల యాదగిరి ఇంటి నుండి అంగడికి వెళ్లే దారి వరకు జరిగే అభివృద్ధి పనులను ఏ సీ్స సబ్ ప్లాన్ నిధులు 5లక్షలు ,మంజూరుకాగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మాజీ విద్య కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు,మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బూరుగు నరేష్,వార్డ్ సభ్యులు కందిక ఉమా మహ్మద్ అమీర్ చల్లా విష్ణు, చొప్పరి సాయి దేవానబోయిన విజేందర్ అంబేద్కర్ యూవజన సంఘ పట్టణ అధ్యక్షులు ఇదునూరి శివాజి కొంగర వేణు అంబేద్కర్ యూవజన సంఘ పట్టణ అధ్యక్షులు ఇదునూరి శివాజి,మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న,తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- షాద్‌నగర్ ఆర్‌డీవో కార్యాలయంలో సమీక్షించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి




**తొలి అక్షరం/ షాద్‌నగర్,సెప్టెంబర్2:** ప్రజలకు రెవెన్యూ సేవలను సత్వరమే అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆదేశించారు.షాద్‌నగర్ ఆర్‌డీవో కార్యాలయంలో బుధవారం డివిజన్‌కు సంబంధించిన వివిధ రెవెన్యూ అంశాలపై ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ దరఖాస్తులు, భూసర్వే పనుల పురోగతి తదితర అంశాలను శాఖల వారీగా ఆరా తీశారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ పనులకు సంబంధించి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో షాద్‌నగర్ ఆర్డీఓతో పాటు డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఏడీఎస్ఎల్ఆర్, డిసిఎస్ఓ, డిఎమ్సిఎస్, మండల సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 5,6 తేదీల్లో ఎస్ఐఆర్ మెగా హియరింగ్

- నోటీసులు అందుకున్న వారు తప్పనిసరిగా హాజరు కావాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి( పి.సైదులు),సెప్టెంబర్2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న అభ్యర్థులకు సంబంధించి ఈ నెల 5,6 తేదీలలో ప్రత్యేక ఎస్ఐఆర్ మెగా హియరింగ్ నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.నోటీసులు పొందిన ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన తేదీ, సమయం ప్రకారం నిర్ణీత కేంద్రానికి అవసరమైన ఆధార పత్రాలతో హాజరుకావాలని సూచించారు. హియరింగ్‌కు హాజరై తమ అభ్యంతరాలు,వివరణలను అధికారుల ముందు సమర్పించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా, పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. **తీసుకురావాల్సిన ముఖ్యమైన పత్రాలు** ప్రభుత్వ/పీఎస్‌యూ ఉద్యోగి ఐడీ లేదా పెన్షన్ ఆర్డర్, ప్రభుత్వం/బ్యాంక్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం,పాస్‌పోర్ట్ విద్యా అర్హత,కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు అటవీ హక్కుల పత్రం,భూమి/ఇంటి కేటాయింపు పత్రం, కుటుంబ రిజిస్టర్,ఎన్ఆర్ఐల కోసం ఓసిఐ కార్డు ఈసీఐ మార్గదర్శకాల మేరకు ఆధార్ కార్డు నోటీసులు అందుకున్న వారు ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకుండా నిర్ణీత సమయానికి హాజరై తమ ఆధారాలను సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# హిమాయత్‌నగర్‌లో 9న రికార్డులు, పురస్కారాల వేడుక



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్2:** ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న హిమాయత్‌నగర్‌లోని చైతన్య హబ్,సరేగా స్టూడియోలో రికార్డులు, పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖ సినీ నటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని చిరంజీవి నటన,సామాజిక,రాజకీయ సేవా జీవితం అనే అంశంపై కవి సమ్మేళనం,సినీ గాన విభావరి నిర్వహించనున్నారు.అలాగే ఇంటర్నేషనల్ ప్లాటినం బుక్ ఆఫ్ రికార్డ్స్, అవార్డ్స్ సౌజన్యంతో లింగాల కవితా శ్రీనివాస్ (లింకశ్రీ) రచించిన మన అమ్మ జ్ఞాపకాలు కవితా పుస్తక సమీక్ష జరగనుంది. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులకు శాలువాతో పాటు ప్రశంసాపత్రం అందజేస్తారు.వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారికి నంది అవార్డు,సింహ అవార్డు,ఉత్తమ ప్రతిభా పురస్కారం,ఉత్తమ సామాజిక సేవ,బెస్ట్ పోయెట్, ఉపాధ్యాయ,గాయక, నటుడు, నృత్యకారుల విభాగాల్లో అవార్డులు ప్రదానం చేయనున్నారు. సామాజిక కార్యకర్తలు,కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు,వైద్యులు, వ్యాపారవేత్తలు, ఇతర రంగాల నిపుణులు సెప్టెంబరు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.కవి సమ్మేళనం కోసం కవులు తమ వివరాలు (పేరు, ఇంటిపేరు, ఫోటో,చిరునామా) పంపాల్సి ఉంటుంది. వివరాలకు 9494861669 నంబరులో సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# 420 అడుగుల ఫ్లెక్సీతో హోరెత్తిన తొర్రూరు

- రేవంత్ సర్కార్‌పై ఎర్రబెల్లి సమరశంఖం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),సెప్టెంబర్ 02:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తుతూ, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వేదికగా బీఆర్ఎస్ శ్రేణులు సరికొత్త రీతిలో నిరసన గళం విప్పాయి.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో బుధవారం చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేదని ఎండగడుతూ,ఏకంగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిర్వహించిన ర్యాలీ ప్రజా దృష్టిని విశేషంగా ఆకట్టుకుంది.తొర్రూరు బస్టాండ్ నుంచి మార్కెట్ సమీపంలోని గాంధీ చౌరస్తా వరకు సాగిన ఈ ప్రదర్శనతో పట్టణ పురవీధులు గులాబీమయమయ్యాయి. **ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శనాస్త్రాలు:** 1000 రోజుల మోసం: ఆరు గ్యారంటీలతో పాటు వందలాది హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు పాలనను గాలికొదిలేసింది.420 హామీలు ఇవ్వడం..1000 రోజుల పాటు ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి మార్క్ పాలనగా మారింది" అని ఎర్రబెల్లి మండిపడ్డారు. **రైతన్నల గోస:** రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు డిక్లరేషన్ అమలుకాక అన్నదాతలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఎరువుల (యూరియా) కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. **కరెంట్ కోతలు:** 24 గంటల ఉచిత విద్యుత్ అని డొల్ల ప్రచారాలు చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో విపరీతమైన కరెంట్ కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ విశ్రమించేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి హామీలు నెరవేర్చే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ వినూత్న నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌లు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లు అన్నారు. బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు శాశ్వతంగా నిలిచిపోతున్నాయన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. వైయస్సార్ 33 ఏళ్లకే పిసిసి అధ్యక్షుడిగా పనిచేశాడని, ఆరు సార్లు ఎమ్మెల్యే, నాలుగు సార్లు ఎంపీ, మూడు సార్లు మంత్రి, రెండు సార్లు ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు సేవలు అందించాడని అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషిచేసిన వైఎస్ఆర్ ను పేద ప్రజలు మరువలేరన్నారు. చింతలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి మండల అధ్యక్షుడు రవీంద్ర చారి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బద్రు నాయక్,నాయకులు జాటోత్ హామ్యా నాయక్, గంజి విజయపాల్ రెడ్డి,మేకల కుమార్,చిత్తలూరి శ్రీనివాస్, కందాడి అచ్చిరెడ్డి, వెంకన్న యాదవ్, కర్ర అశోక్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,మల్లారెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, గంజి ప్రసాద్ రెడ్డి,ఎనగందుల శ్రీనివాస్,యనమల శ్రీనివాస్, వెలుగు మహేశ్వరి, హేమంత్ నాయక్,నదీమ్,జలగం వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా పోరాడుతుంటే చేతకానితనంగా అనుకోవద్దు

కాంగ్రెస్ ముట్టడిలో శ్రీలేఖ రామ్మోహన్ రెడ్డి హెచ్చరిక




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** తొర్రూరు బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, పాలకుర్తి ఇంచార్జ్ శ్రీలేఖ రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడికి యత్నించడం, నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడులు చేయడం ముమ్మాటికీ దారుణమని మండిపడ్డారు. బిజెపి కార్యకర్తలు దాడులను చూస్తూ ఊరుకోరని, ఒక్కొక్క బిజెపి కార్యకర్త పదిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు సమాధానం చెప్పగలడని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి శాంతియుతంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నామని స్పష్టం చేశారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని అక్రమంగా నిర్బంధించడం, హౌస్ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, పోలీసులను అడ్డుపెట్టుకుని బిజెపిని అణచివేయలేరని పేర్కొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు గట్టు రాంబాబు, నూనె అనిల్, కట్టజోడు భాస్కరాచారిలతో పాటు జిల్లా నాయకులు రంగు రాములు, కొలుపుల శంకర్, పల్లె కుమార్, వడ్లకొండ రవి, సాయిని ఝాన్సీ, అలిసేరి రవిబాబు, గడ్డల శేఖర్, సిహెచ్. విజయ్ కుమార్, దేవరకొండ విష్ణువర్ధన చారి, గుండా సురేష్, సిరిపాటి విశాల్, నడిగడ్డ సందీప్ పాల్గొన్నారు.అలాగే మహిళా మోర్చా అధ్యక్షురాలు దూకుంట్ల విజయ, వెలగపూడి శోభారాణి, చలివాయి సత్యనారాయణ, నూకాల నవీన్, పెండ్యాల గణేష్, కావు నవీన్, ధరావత్ తేజస్, జాటోత్ భాస్కర్, గట్ల భరత్, శ్రీనివాస చారి, బొల్లు ప్రవీణ్, ఐటీ సెల్ మంచాల సుమన్, కొండపల్లి శీను, మెరుగు సందీప్, సందీప్ యాదవ్, సిద్ధు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**● కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించి అభిమానాన్ని చాటుకున్న జనసేన పార్టీ నాయకులు**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక రామకృష్ణ థియేటర్ లో తొర్రూర్ మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక విశ్రాంతిభవనంలో రక్తదాన శిబిరం నిర్వహించగా పవన్ కళ్యాణ్ అభిమానులు, మెగాస్టార్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడటానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుందని జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతం, పవన్ కళ్యాణ్ సేవా దృక్పథానికి ఆకర్షితులై ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జనసేన తొర్రూరు మండల శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కుంభం మహేష్ కుమార్ గౌడ్, జక్కుల శంకర్ ప్రసాద్, గట్ల సతీష్, చింతల మధు, బుదారపు వెంకటేశ్వర్లు, పస్తం లక్ష్మణ్, దేవరకొండ భరత్, జాలిగామ శోభన్, ప్రవీణ్, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా ఎరువులు అందించాలి: సీపీఎం

**యూరియా, డీఏపీ పంపిణీలో ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి**

**పాస్‌బుక్ లేని రైతులకూ ఎరువులు అందించాలి.. లేదంటే కలెక్టరేట్ ఎదుట ఆందోళన: భూక్య వీరభద్రం**

**తొలి అక్షరం/ఏన్కూర్, అక్టోబర్ 2:** ఏన్కూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరతను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, పంటల సాగుకు అవసరమైన యూరియా, డీఏపీ తదితర ఎరువులను సకాలంలో, సరిపడా అందించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరువుల పంపిణీలో అమలవుతున్న ఆన్‌లైన్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి గతంలో మాదిరిగా రైతులకు సులభంగా ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం ఏన్కూర్ మండల కమిటీ సమావేశం బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల నాయకుడు బానోత్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూక్య వీరభద్రం మాట్లాడుతూ.. ఏన్కూరు మండలంలో ప్రస్తుతం పత్తి, మిర్చి, వరి తదితర పంటల సాగు జోరుగా కొనసాగుతున్న సమయంలో రైతులకు అత్యవసరమైన ఎరువుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పంటలకు అవసరమైన సమయంలో యూరియా, డీఏపీ అందకపోతే రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన




వ్యక్తం చేశారు. ఇప్పటికే పలువురు రైతులు ఎరువుల కోసం సొసైటీలు, వ్యవసాయ కేంద్రాలు, పురుగుమందుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఒకవైపు సాగు పనులు వేగంగా సాగుతుండగా, మరోవైపు ఎరువుల కోసం రైతులు తిరగాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఆన్‌లైన్ విధానం రైతులకు భారంగా మారిందని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్నెట్ సౌకర్యం, ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన వంటి సమస్యలు ఉన్న రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎరువుల పంపిణీ ప్రక్రియను సులభతరం చేయాల్సింది పోయి, మరింత సంక్లిష్టంగా మార్చడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పట్టాదారు పాస్‌పుస్తకం లేని రైతులకు ఎరువులు అందకపోవడం వల్ల వారు సాగు సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూమిని సాగు చేస్తున్న ప్రతి రైతుకు పంట అవసరాల మేరకు ఎరువులు అందేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందించాలని కోరారు. కేవలం పాస్‌పుస్తకం లేదా ఆన్‌లైన్ నమోదును ప్రామాణికంగా తీసుకోకుండా, వాస్తవంగా సాగు చేస్తున్న రైతులను గుర్తించి ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి తిరిగే పరిస్థితి లేకుండా మండలానికి అవసరమైన ఎరువుల నిల్వలను ముందుగానే సమకూర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సొసైటీలు, రైతు వేదికలు, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో గ్రామాల వారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి సరఫరా చేయాలని సూచించారు. ఎరువుల కొరత పేరుతో రైతులు అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని భూక్య వీరభద్రం హెచ్చరించారు. అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన ప్రభుత్వం ఎప్పటికీ ముందుకు సాగదు" అని ఆయన పేర్కొంటూ, రైతుల కష్టాలను ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే ఎరువుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రాగల తిరుమలరావు, ఏర్పుల రాములు, కాలసాని సాయి, ఇటికాల లెనిన్, బుచ్చాల వెంకటేశ్వర్లు, గంగరాజు, ఇంజం వేణు, అడపా శ్రీనివాసరావు, భూక్య లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు...

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**తొలి అక్షరం /ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 2:**
ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను *tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

# పెద్ద గోపతిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**- వైఎస్సార్ సేవలను స్మరించుకున్న అభిమానులు, గ్రామ ప్రజలు**



**తొలి అక్షరం /ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 2:** పెద్ద గోపతి గ్రామంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ అభిమానులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కొణిజర్ల గోపవరం సొసైటీ చైర్మన్ వద్దే నారాయణరావు, మాజీ ఎంపీటీసీ తాళ్లూరి చిన్న పుల్లయ్య, నేషనల్ హైవే కాంట్రాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ అభిమాని బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌తో తమకున్న అనుబంధాన్ని, ఆయన ప్రజా సంక్షేమ పాలనను గుర్తుచేసుకున్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు తదితర వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశారని వక్తలు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అత్యవసర సేవలు వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని గుర్తుచేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఆయన మరణించి సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల్లో, అభిమానుల్లో ఆయనపై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో పెద్ద గోపతి గ్రామానికి చెందిన వైఎస్సార్ అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.

# పెరిగిన ధరలతో సామాన్యుడి జీవనం భారం

**నిత్యావసరాల ధరలు తగ్గించాలని ఖమ్మంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీ.వై. పుల్లయ్య డిమాండ్**




**తొలి అక్షరం /ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 2:** ఒకవైపు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. మరోవైపు విద్యుత్ చార్జీలు, వైద్య ఖర్చులు.. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీ.వై. పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఆర్థిక భారాలతో సతమతమవుతున్న ప్రజలపై మరిన్ని ధరల భారాలు మోపడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. నిత్యావసర సరుకుల పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్డులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీ.వై. పుల్లయ్య మాట్లాడుతూ... ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన మందులు, వైద్య చికిత్సల ఖర్చులు, విద్యుత్ చార్జీలు, దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ బడ్జెట్‌లు తలకిందులవుతున్నాయని పేర్కొన్నారు. "రోజువారీ కూలీతో కుటుంబాన్ని పోషించే పేదవాడి పరిస్థితి ఏమిటి..? నెల జీతంతో ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు చూసుకునే మధ్యతరగతి కుటుంబాల గోడు ఎవరు వింటారు..?" అని




ప్రశ్నించారు. వంటింట్లో పెరిగిన ధరల మంట, సామాన్యుడి గుండెల్లో ఆర్థిక ఆందోళనగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై పన్నులు, ధరల భారాలు మోపుతూ కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పక్కనపెట్టి ప్రజలపై అదనపు భారాలు వేయడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అంబానీ, అదానీ వంటి పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల పరిరక్షణకే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీసే విధంగా పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. "ప్రజల కష్టాలను పాలకులు గుర్తించాలి.. ఖాళీ అవుతున్న పేదవాడి జేబును కాదు, నిండుగా ఉండే అతని జీవితాన్ని కాపాడాలి" అని పుల్లయ్య పేర్కొన్నారు. పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజా ఆగ్రహాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జి. రామయ్య, టీయూసీఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె. శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. శిరోమణి, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ లక్ష్మి, పార్టీ నగర కార్యదర్శి పి. శోభ, నగర నాయకులు డి. చంద్, తిరపయ్య, దాసు నాగరాజు, సైదులు, రవి, ఉపేందర్, పీడీఎస్యూ నగర నాయకుడు టి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన

**● పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి:**

**మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**

**తొలి అక్షరం /కల్లూరు, సెప్టెంబర్ 2 :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై చైర్మన్ ఆరా తీశారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని సంబంధిత వారికి సూచించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.

ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందని చైర్మన్ మోహన్ నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, అప్పిరెడ్డి, నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, జంగం నరసింహారావు, రవికుమార్‌తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేసముద్రం.. అభివృద్ధి పరుగులు!

**రూ.750 కోట్లతో మారుతున్న మండల రూపురేఖలు**

**అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్.. సంక్షేమమే లక్ష్యం: ఎంపీ బలరాంనాయక్**

**వెయ్యి రోజుల్లో అభివృద్ధి చేసి చూపించాం: ఎమ్మెల్యే మురళీనాయక్**

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే అక్కసు: డీసీసీ అధ్యక్షురాలు ఝాన్సీ ఉమ**

**వేం నరేందర్‌రెడ్డి చొరవతో నిధుల వరద.. ప్రజలు రుణపడి ఉంటారు: సమ్మయ్యగౌడ్**





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 2: కేసముద్రం: అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని మానుకోట ఎంపీ బలరాంనాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూనే.. ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఎంపీ బలరాంనాయక్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యి రోజుల్లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. దళిత, గిరిజన, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేసి చూపించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనన్నారు. మానుకోట మున్సిపాలిటీలో రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. డీసీసీ అధ్యక్షురాలు ఝాన్సీ ఉమ: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు కనిపిస్తున్న అభివృద్ధే కాంగ్రెస్ పాలనకు నిదర్శనమన్నారు.కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్: కేసముద్రం మండలంలో సుమారు రూ.750 కోట్లతో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు, విద్య, సాగునీటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. వేం నరేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కేసముద్రం నియోజకవర్గానికి భారీగా నిధులు సమకూరుతున్నాయని తెలిపారు. నిధుల సాధన, సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్న వేం నరేందర్‌రెడ్డికి కేసముద్రం మండల ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గడీల రాజ్యం కాదని.. ప్రజల రాజ్యమని సమ్మయ్యగౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులే సమాధానమన్నారు. మండలంలో పెండింగ్ పనులను పూర్తి చేసి కేసముద్రంను మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో:ఎంపీ బలరాంనాయక్ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్డీసీసీ అధ్యక్షురాలు ఝాన్సీ ఉమమున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతిఅర్బన్ అధ్యక్షుడు మనపురపు అంజయ్యమండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్మండల అధ్యక్షుడు తెల్లంకొండ శ్రీనివాస్నాయకులు సుబ్బయ్య, అశోక్, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటాం

**బోయపల్లి బిక్షం తల్లి మృతి చాలా బాధాకరం**

**ఎస్.కె చాంద్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్‌టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు**



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2: రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బోయపల్లి బిక్షం తల్లి బోయపల్లి అక్కమ్మ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ బోయపల్లి బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి అక్కమ్మమృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య ఎండి ఇమామ్ గడ్డం యాదగిరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:రామన్నపేట, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనందు ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ మోటే రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్ కొమ్ము శేఖర్ మోటే మహేష్ నకరికంటి సుదర్శన్ మహమ్మద్ రిజ్వాన్ మీర్జా ఈ నాయ తుల్లా బేగ్ మొహమ్మద్ కరీం గొలుసుల ప్రసాద్ మేడి శంకరయ్య మొహమ్మద్ మున్నన్ భైరబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

**- కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యంపై ధర్నా**

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**







తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:నల్లగొండ జిల్లా – నకిరేకల్:కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఆరు గ్యారంటీల వైఫల్యం, 420 హామీల మోసం, 1000 రోజుల పాలనలో ప్రజలకు తీరని అన్యాయం చేశారంటూ బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డితో పాటు నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆరు గ్యారంటీల వైఫల్యాన్ని ఎండగట్టిన బీఆర్ఎస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి ప్రభుత్వాన్ని నిలదీశారు.1000 రోజుల బాకీ కార్డుల ప్రదర్శన: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలు, అమలు చేయని పథకాలను బాకీ కార్డుల రూపంలో ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచారు.నకిరేకల్ కు సీఎం రేవంత్ రెడ్డి ఏం ఇచ్చారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రి ప్రారంభం తప్ప నకిరేకల్ కు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమిటి? అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులకు రిబ్బన్ కట్ చేయడం కాదు, నకిరేకల్ కు కొత్తగా ఏం ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ వర్ధంతి - విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 2:నకిరేకల్ నియోజకవర్గం – నార్కెట్ పల్లి మండలం: బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి – చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్, గార్లపాటి రవీందర్ రెడ్డి – నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి – సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పబ్బతి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధర్మయ్య, సర్పంచ్ బ్రాహ్మణవెల్లెంల, వేముల సత్తయ్య, యానాల రాంరెడ్డి మరియు నకిరేకల్, నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, కేతేపల్లి, రామన్నపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ కాంగ్రెస్ భవన్‌లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి ఘనంగా నివాళులు





తొలి అక్షరం/హన్మకొండ : దివంగత నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజ శేఖరరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి వైఎస్ఆర్ చేసిన సేవలు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరంతరం స్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:బొజ్జ భాను ఎగ్జిక్యూటివ్ మెంబర్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీవిష్ణుదాస్ వంశీచందర్ రావు జనరల్ సెక్రటరీ, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఈ కార్యక్రమంలో పలువురు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ఆర్ సేవలను స్మరించుకున్నారు.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్




కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.

# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ ప్లలెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళ నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా
టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.




# సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు






బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో నమోదైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం, దిశా సాలియాన్ అనుమానాస్పద మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే... జూన్ 2020లో ముంబైలోని మలాడ్ ప్రాంతంలో ఉన్న 14వ అంతస్తు భవనం నుంచి కిందపడి దిశా సాలియాన్ మృతి చెందారు. ఆమెది ఆత్మహత్య అని మొదట్లో పోలీసులు పేర్కొన్నప్పటికీ... ఆ తర్వాత తీవ్ర అనుమానాలు, రాజకీయ ఆరోపణలు వ్యక్తమయ్యాయి. మూడేళ్లకు పైగా కేవలం యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ ప్రాతిపదికన మాత్రమే దర్యాప్తును కొనసాగించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపి నిజాన్ని బయటకు తీసేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్రంగా విచారించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.
గతంలో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరేపై దిశా తండ్రి సతీశ్ సాలియాన్ ఆరోపణలు చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరగా... సరైన ఆధారాలు లేకుండా ఎవరినీ నిందితులుగా పేర్కొనలేమని, అయితే పారదర్శక దర్యాప్తు అత్యవసరమని కోర్టు పేర్కొంది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణానికి కొన్ని రోజుల ముందే ఈ ఘటన జరగడంతో, సీబీఐ విచారణ నిర్ణయం బాలీవుడ్ తో పాటు దేశవ్యాప్తంగా మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.

# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల




సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడిన్లటైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

---------

# పరికిణీలో ఆకట్టుకుంటున్న కయాదూ లోహర్!

ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకవైపు గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమా ప్రమోషన్స్ కూడా ఇదే ఇంస్టాగ్రామ్ ద్వారా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూ.. మరొకవైపు ఇలా గ్లామర్ తో కూడా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.. అలాంటి వారిలో కయాదు లోహర్ కూడా ఒకరు. 4 అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. నేడు సాంప్రదాయంగా లంగా వోణీలో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ తో డిజైన్ చేసిన ఈ లంగా వోణీలో అమ్మడి అందం రెట్టింపు అవుతోందని చెప్పవచ్చు. జడ దువ్వుకొని కింద రిబ్బన్ కట్టుకొని చాలా అందంగా కనిపించింది కయాదు లోహర్. పాలమీగడ లాంటి మేని ఛాయతో మైమరిపింప చేసింది. ముఖ్యంగా ఒకవైపు ఈమె నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా అందంగా తయారయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం ది ప్యారడైజ్. ఇదివరకే వీరి కాంబినేషన్లో దసరా సినిమా వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక అందుకే మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో సినిమా ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో వస్తున్న ది ప్యారడైజ్ మూవీ నుండి విడుదల చేసిన ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. పైగా సినిమా నుండి విడుదల చేసిన పాటలు కూడా యూట్యూబ్లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అలాంటి చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్గా అవకాశం అందుకుంది.







# కుటుంబానికి ఇచ్చే ప్రేమే ప్రజలకు పంచుతున్నాడు..

## నిండు నూరేళ్లు వర్ధిల్లు పవన్: చిరంజీవి



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన తమ్ముడు కుటుంబం పట్ల చూపించే ప్రేమాభిమానాలనే, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా చూపిస్తాడని చిరంజీవి కొనియాడారు. ప్రేమ, విశ్వసనీయత, సంకల్పం, బాధ్యత వంటి గుణాలున్న వ్యక్తి పవన్ అని ప్రశంసించారు.
ప్రజలకు మేలు చేయాలనే తపన పవన్‌లో ప్రతిక్షణం కనిపిస్తుందని, ఈ లక్షణాలను తాను చిన్నప్పటి నుంచి గమనిస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. ఏ పని చేపట్టినా అందులో పూర్తిగా నిమగ్నమై, ఎంతో మందికి మేలు చేయాలనే తపనతో ప్రతి అడుగు వేస్తాడని వివరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ పనితీరుపై చిరంజీవి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.
గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అంకితభావంతో పనిచేస్తున్నాడని తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ పాలనలో పవన్ తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్న తీరును చూసి గర్వపడుతున్నానని అన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, మారుమూల ప్రాంతాలకు సైతం అభివృద్ధిని తీసుకెళ్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని చిరంజీవి తన సందేశంలో పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు కేవలం ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నాడని అన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తాడు కల్యాణ్ బాబు" అని చిరంజీవి ఆప్యాయంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలుగు ప్రజలందరూ మెచ్చుకునే నాయకుడిగా తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తన తమ్ముడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని, మరింత శక్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని తమ ఇలవేల్పు అయిన ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నట్లు చిరంజీవి తన సందేశాన్ని ముగించారు. అన్నయ్యగా చిరంజీవి చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.